ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-7-2025 సమయం.18.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో జరిగిన ప్రజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు.
2. జల వనరుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
3. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్ధించారు.
4. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రత్యేకంగా తెలంగాణ పోషకాహార ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు.

------------------------

## RATION CARDS

తెలంగాణ రాష్ట్రం, సూర్యపేట జిల్లా, తిర్మలగిరి మండలంలో ఈ సాయంత్రం జరిగిన ప్రజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఇతర మంత్రులు హాజరయ్యారు. ఈ చర్యతో రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో 3.58 లక్షల కార్డులను జారీ చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని అన్ని రేషన్ దుకాణాలలో ప్రభుత్వం సన్న బియ్యం సరఫరాను కూడా ప్రారంభించింది. కాగా ముఖ్యమంత్రి 40 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

తమ ప్రభుత్వం ప్రజల జీవితాలు మెరుగుపరచడానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

**PTC/NLG**

------------------------

**BHATTI**

బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, బురద జల్లుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. గత BRS ప్రభుత్వం జల వనరులపై చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దుతోందని ఆయన అన్నారు. కృష్ణా, గోదావరి నది జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన హక్కును పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తోందని విక్రమార్క చెప్పారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేర్ నుండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీటిని నాగార్జునసాగర్ ఎడమ కాలువలోకి అక్కడి నుంచి జోన్ II దాని ప్రాజెక్ట్ కింద ఆయకట్టుకు విడుదల చేసిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. కూసుమంచి సమీపంలోని జుజ్జులరావుపేట గ్రామంలోని ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (UT) వద్ద నీటిని విడుదల చేయడానికి ముందు ఆయన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూజలు చేశారు.

**PTC/KMM**

------------------------

**PONNAM –BC**

రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో వెనుకబడిన తరగతుల (బీసీ) కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్థించారు. ఈరోజు గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యకు బీజేపీ చట్టపరమైన అడ్డంకులు సృష్టిస్తోందని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కుల జనాభా లెక్కల ఆధారంగా శాసనసభలో ఒక తీర్మానం ఆమోదించి, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఒక చట్టం రూపొందించినట్లు మంత్రి చెప్పారు.

**--------- BYTE PONNAM ----------**

**PN**

--------------------------

**PREZ-GOVERNOR**

హర్యానా, గోవాలో గవర్నర్లు, లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ లను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈ రోజు కొత్తగా నియమించారు.  మాజీ పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అశిమ్ కుమార్ ఘోష్, లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా నియమితులయ్యారు. లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ రిటైర్డ్ డాక్టర్ బి. డి. మిశ్రా.రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు.

**NSD**

**-----------------------**

బీజేపీ

కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాల వల్ల రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు.. నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజలు ప్రభుత్వం పై అసంతృప్తితో ఉన్నారని ఆరోపించారు..

**PTC/NLG**

**-------------------------**

"శ్రీమద్ భాగవతం పార్ట్-1" ఫిల్మ్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం

రాష్ట్ర ప్రభుత్వం చేపటిన 2047  విజన్ డాక్యుమెంట్  లో సినిమా రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తెలిపారు. రామోజీ ఫిలిం సిటీ లో  "శ్రీమద్ భాగవతం పార్ట్-1" ఫిల్మ్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈ రోజు  ముఖ్యమంత్రి మాట్లాడుతూ శ్రీమద్ భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు సినిమా చిత్ర దర్శనక నిర్మాతలను, సినీ బృందాన్ని అభినందించారు.

**PN**

---------------------

**SIGACHI**

సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 45 కి పెరిగింది. చందానగర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఉద్యోగి తారక్ ఈరోజు మరణించారు. ఇదిలా ఉండగా మరో ఎనిమిది మంది ఉద్యోగులు జాడ తెలియలేదు. పదమూడు మంది ఉద్యోగులు ఇప్పటికీ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

**PTC/SR**

-------------------------

**పెద్దపల్లి – మంత్రి శ్రీధర్ బాబు**

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈరోజు మహదేవ్ పూర్ మండల కేంద్రంలోని పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొ  విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....

------------ బైట్ శ్రీధర్ బాబు -----------

**పీటీసీ/పెద్దపల్లి**

-------------------------

**మంత్రి డాక్టర్ దనసరి అనసూయ**

పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం హైదరాబాద్  లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు.  ఈ సందర్భంగా మాట్లాడుతూ "తెలంగాణ పోషకాహార ప్రణాళిక" రూపొందిస్తామని ప్రకటించారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక

తెలంగాణ సాధ్య పడుతుందని దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు గుడ్డు బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.

**PN**

-------------------------------

**ములుగు జిల్లా**

ఈరోజు ములుగు జిల్లాలో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు ఎస్పీ డా శభరిష్ సమక్షంలో లొంగిపోయారు.లొంగిపోయినవారిలో ఒకరు ఏరియా కమిటీ సభ్యుడు (ACM),మిగిలిన నలుగురు మావోయిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారు. వీరంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా,బీజాపూర్ జిల్లాలకు చెందినవారని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ శభరిష్ మాట్లాడుతూ.....

**--------- బైట్ శబరీష్ --------**

**PTC/Mulugu**

----------------------------

**పీఎం - కిసాస్ సమ్మాస్ నిధి**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారు,రైతు శ్రీహరి చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

**--------- బైట్ కిసాస్ సమ్మస్ నిధి లబ్దిదారు శ్రీహరి ----------**

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

----------------------------

**B. SAROJA DEVI**

అలనాటి ప్రముఖ బహుభాష నటి బి సరోజాదేవి ఈరోజు బెంగళూరులో మరణించారు. ఆమె వయస్సు 87 సంవత్సరాలు. సరోజా దేవి 1955లో మహాకవి కాళిదాసుతో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె తన ఏడు దశాబ్దాలకు పైగా సినీ జీవితంలో కన్నడ, తమిళం, తెలుగు, హిందీ భాషలలో 200 కి పైగా చిత్రాల్లో నటించారు. అశేష ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన విలువైన కృషికి సరోజాదేవిని పద్మశ్రీ పద్మభూషణ్ అవార్డులతో సత్కరించారు. 2008లో 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం లభించింది.

**NSD**

---------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 14th JULY, 2025**
**SDP:HR** **(Released at 16:32)** **PAGE NO: 01**

**PONNAM-BC:** State BC Welfare Minister Ponnam Prabhakar strongly defended the Congress government's decision to implement 42 per cent reservations for Backward Classes (BCs) across political, educational, and employment sectors. Addressing a press conference at Gandhi Bhavan today, the minister accused the BJP of creating legal hurdles and spreading misinformation about the state government's move. The Minister said based on the findings of caste census, a resolution was passed in the Legislative Assembly, and a law was made to increase BC reservations to 42 per cent. This law was sent to the Governor and then to the President for approval he added. Prabhakar criticized BJP National OBC Morcha President Dr K Laxman, accusing him of expressing intolerance toward BC reservations. PN 10

**WEATHER:** Thunderstorm accompanied by lightning is likely to occur at isolated places in Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Suryapet districts of Telangana

during the next 24 hours. Meteorological Centre said in its daily weather report today that light to moderate rain or thundershowers is likely to occur at many places or at isolated places over the State during the next seven days. Southwest monsoon has been weak over Telangana. Rain occurred at one or two places over the state during the last 24 hours, the report added. PN 8

**RANGAM:** Lashkar Bonalu festival at the historic Ujjaini Mahankali temple concluded today. This morning Rangam ritual was held. Oracle Swarnalatha predicted that Telangana will receive good rainfall this year. Swarnalatha assured devotees that abundant rains will bless the State, aiding agriculture and bringing joy to the people. However, in an emotionally charged prophecy, she also voiced concerns over the neglect of proper rituals and warned of possible consequences. She urged devotees to conduct traditional offerings with sincerity and cautioned against ignoring divine instructions. Swarnalatha also forewarned about potential challenges ahead, including pandemics and fire accidents, urging the public to stay vigilant and devoted. State Minister Ponnam Prabhakar attended the Rangam event. As part of the celebrations, Mahankali deity was taken out on Ambari's procession. The police made elaborate arrangements. MIDDAY 12



**BHATTI:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka lashed out at the Bharat Rashtra Samithi (BRS) leaders accusing them of spreading lies and indulging in mudslinging against his government. He said instead his government is correcting the mistakes committed by the previous BRS government on water resources. He asserted that Congress government is steadfast in its commitment to take concrete steps to claim Telangana's rightful share of Krishna and Godavari waters. **(SB)**He was speaking to reporters after releasing water from Palair balancing reservoir — in Kusumanchi mandal of Khammam district — into the

Nagarjunasagar Left Canal to the ayacut under its Project Zone II. He along with Revenue Minister Ponguleti Srinivas Reddy performed puja before releasing water at under tunnel (UT) of the main canal at Jujjularaopeta village near Kusumanchi. Bhatti Vikramarka said Congress government is taking firm steps to claim Telangana's rightful share over Krishna and Godavari rivers and complete the pending projects. PTC/KMM 14

**CM:** Chief Minister Revanth Reddy today reiterated that State government which is preparing a 2047 vision document will include a chapter on film. He said this while participating at the inauguration of "Srimad Bhagavatam Part-I" film project at Ramoji Film City. Congratulating the film team for coming up with an idea of making the film Srimad Bhagavatam, the Chief Minister said the Ramayana serial brought Ramayana closer to everyone 40 years ago. During Covid, the Ramayana serial was telecast again, creating a world record. He wished Srimad Bhagavatam Part-I movie become as popular as the Ramayana serial, he added. PN 8

**PREZ- GOVERNOR:**President Droupadi Murmu today appointed new Governors in Haryana and Goa and new Lieutenant Governor in Ladakh. Former Civil Aviation Minister Pusapati Ashok Gajapathi Raju has been appointed as Governor of Goa while Prof. Ashim Kumar Ghosh will be the Governor of Haryana. Kavinder Gupta has been appointed as Lieutenant Governor of Ladakh. The President also accepted the resignation of Lieutenant Governor of Ladakh, Brigadier Retired Dr B. D. Mishra. NSD 7



**B SAROJA DEVI:**Veteran actor B Saroja Devi, well known as Abhinaya Saraswati passed away in Bengaluru today at the age of 87. The iconic actor

debuted as an actress in 1955 with Mahakavi Kalidasa. Spanning over seven decades, her career in the film industry saw her in over 200 films in Kannada, Tamil, Telugu and Hindi. She won the hearts of many film goers in all languages Saroja Devi was honoured with Padma Shri and Padma Bhushan for her valuable contribution to Indian cinema. She was honoured with Lifetime Achievement Award in 2008 as part of 60th Independence day celebration. NSD **(SB) 8**

**SIGACHI:** The death toll in Sigachi Industries accident rose to 45 as another employee Tarak undergoing treatment in a hospital in Chandanagar, succumbed to his injuries today. Meanwhile eight other employees remained untraced and thirteen employees were still undergoing treatment in different hospitals.PTC/SR 4

AYUSH:Union Minister for AYUSH Prataprao Ganpatrao Jadhav today said that the entire world is now understanding and adopting the scientific basis, utility, and vast potential of Ayurveda. The minister made these remarks during inaugural event of Shalyacon 2025 organised by the All-India Institute of Ayurveda in New Delhi. (**BYTE-PRATRAO JADHAV**)Shalyacon 2025 is a three-day National Conference on Shalya Tantra. The event, which began yesterday, is being organized to commemorate the auspicious occasion of Sushruta Jayanti, honouring the legacy of the pioneer of surgery, Acharya Sushruta. NSD 8

**RATION CARDS:** Chief Minister Revanth Reddy launched distribution of New ration cards at a public function at Tirmulagiri Mandal under Tugaturthy constituency in Suryapet district this evening. Civil Supplies Minister Uttam Kumar Reddy, Council Chairman Gutta Sukhendar Reddy, Speaker Gaddam Prasad and other ministers were present. The Chief Minister participated in development works worth 40 crore rupees and laid foundation stone on the occasion. With this initiative, the State government will issue 3.58 lakh ration

cards in the coming days. The Government also began supply of 'sanna biyyam' (fine rice) at all the ration shops in the villages across the State. PTC/NLG 9

**EVE AXIOM-4:** The return journey of Indian astronaut Group Captain Shubhanshu Shukla and three other crew members of the Axiom-4 mission began a short while ago. SpaceX, in its post on X, confirmed that Dragon, the crew capsule, has separated from the International Space Station (ISS). It said that the spacecraft will now execute a series of departure burns to move away from the space station. It added that Dragon will reenter the Earth's atmosphere and splash down in around 22.5 hours off the coast of California tomorrow. NSD

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy launches distribution of New ration cards at a public function at Tirmulagiri Mandal under Tugaturthy constituency in Suryapet district this evening.
2. Deputy Chief Minister Bhatti Vikramarka says his government is correcting mistakes committed by the previous BRS government on water resources.
3. State BC Welfare Minister Ponnam Prabhakar defends Congress government's decision to implement 42 per cent reservations for Backward Classes (BCs).
4. Women and Child Welfare Minister Dr. Danasari Anasuya announces implementation on Telangana Nutrition programme

**ORDER**

RATION CARD – BHATTI – PONNAM – SIGACHI – CM – PREZ GOVERNORS

**BREAK**

DANASARI ANASUYA – AYUSH (URDU) – B SAROJA DEVI – AXIOM 4 – WEATHER – RANGAM – OTHER ITEMS IF ANY….